# AIIMS Bibinagar organises Cyclathon for Wold Obesity Day

## సైకిల్ తొక్కితే ఊబకాయం దూరం

బీబీనగర్, న్యూస్‌టుడే: ఊబకాయాన్ని అశ్రద్ధ చేస్తే తీవ్ర అనర్థాలకు దారితీస్తుందన్నారు బీబీనగర్ ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నీరజ్ అగర్వాల్ అన్నారు. ప్రపంచ ఊబకాయం నివారణ దినోత్సవం, బీబీనగర్ ఎయిమ్స్ సాంస్కృతిక ఉత్సవం ఉదవ్-2023 సందర్భంగా ప్లాస్టిక్ ఫ్రీ క్యాంపస్, క్లైమేట్ చేంజ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సైక్లోథాన్ నిర్వహించారు. సైకిల్ తొక్కితే ఊబకాయం నివారించే అవకాశాలున్నాయన్నారు. కమిటీ నోడల్ అధికారి డాక్టర్ రష్మీకుందాపూర్ ఈకో క్లబ్‌ను ప్రారంభించారు. విజేతలకు డాక్టర్ నీరజ్ అగర్వాల్, డీన్ డాక్టర్ నితిన్‌జాన్ పతకాలు, సర్టిఫికెట్లు అందజేశారు. స్పార్క్-2023 సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించారు. వారి ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది.



**సైక్లోథాన్‌లో పాల్గొన్న ఎంబీబీఎస్ విద్యార్థులు, నర్సింగ్ అధికారులు**